




# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ సోమవారం | 31 మార్చి 2025 | ■ 10 పేజీలు





కరవు ఛాయలు చేదు గతం..
మేలైన భవిత.. మధుర ఫలం..
నిండు మనసుతో ఆహ్వానిద్దాం
'శ్రీవిశ్వావసు' ఉగాది మనదందాం..

వివేక్‌కు మంత్రి పదవి..?



# ఉత్సాహంగా.. ఉగాది

## విశ్వావసు విజయీభవ



- వైభవంగా శ్రీ విశ్వావసునామ సంవత్సర వేడుకలు
- ఆలయాల్లో పంచాగ శ్రవణాలు
- ఇంటింటా సందేడే సందడి..
- భక్తులతో పోటెత్తిన ఆలయాలు
- గుబాళించిన కవిసమ్మేళనం
- ఆలయంలో వసంత నవరాత్రోత్సవాలు
- పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు
- పశువులకు కాడి కట్టి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన రైతులు
- బసవన్నలకు భక్ష్యాలు తినింపి నాగళ్లతో పొలం దున్నిన అన్నదాతలు
- శ్రీ విశ్వావసుకు ఘన స్వాగతం పలికిన ప్రజలు..

పంచాంగ శ్రవణాలు.. భవిష్యత్ మార్గ నిర్దేశకతకు బాటలు వేశాయి.. ఉగాది ఉషస్సును తెలిపే విధంగా నిర్వహించిన కవి సమ్మేళనాలు, పండిత సత్కారాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబింపజేశాయి.. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రజలు ఆదివారం విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. షడ్రుచుల ఉగాది పచ్చడి, భక్ష్యాలను ఆరగించారు. ఆలయాల్లో పూజలుచేశారు. రైతులు బసవన్నలకు కాడి కట్టి గ్రామ దేవతల ఆలయాల ముందు పూజలు చేశారు. వాటికి భక్ష్యాలు తినిపించారు. పలుచోట్ల రైతులు వేకువజామున తమ పంట పొలాలకు వెళ్లి నాగళ్లతో పొలం దున్ని పశువుల కాడికి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని వరుణ దేవున్ని వేడుకున్నారు. మంచిర్యాల జిల్లాలో ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు నివాసంలో పంచాంగ శ్రవణం ఏర్పాటు చేవారు. బెజ్జూర్ మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ప్రత్యేక పూజలు చేశారు. చెన్నూరు, బెల్లంపల్లి, ఖానాపూర్‌లో ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, వెడ్మబొజ్జు పటేల్ ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉగాది నవశకానికి నాంది పలుకాలని, అందరూ బాగుండాలని, అందరికీ శుభం కలుగాలని ఆయన ఆకాంక్షించారు.

## గ్రూప్-1 ఫలితాల్లో ప్రతిభ

- నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సతీమణి బరీరా ఫరీద్‌కు ఉత్తమ ర్యాంకు
- రాష్ట్ర స్థాయిలో 68వ ర్యాంకు..
- బీసీ -ఇ కేటగిరిలో స్టేట్ టాపర్ - 10లో






## మోదీ మెచ్చిన రేణుక, చిన్నూబాయి

- మన్ కీ బాత్‌లో ఆదివాసీ మహిళలపై ప్రశంసలు
- ఆరోగ్యానికి మేలు చేసే ఇప్పపువ్వు వంటకాల ప్రస్తావన
- గిరిజనులు సమాజానికి ఎంతో ప్రేరణ కల్పిస్తారు..
- ఇప్పపువ్వు వంటకాల తయారీలో ఆదివాసీ సంస్కృతి కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్న ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్రమోదీ నోట ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన ఆదివాసీ మహిళల మాటలు వినిపించడంతో జిల్లా ప్రజల్లో హరం వ్యక్తమవుతోంది. ప్రతి నెలా జరిగే మన్ కీ బాత్‌లో ఉట్నూరు ఏజెన్సీ ప్రాంతంలో ఇప్పపువు సేకరిస్తూ ఉపాధి పొందుతున్న ఆదివాసీ మహిళలు రేణుక, ఆత్రం చిన్నూబాయి గురించి మోదీ ప్రస్తావించారు. అడవులనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీలకు అడవిలో లభించే ప్రకృతి సంపదే ఉపాధి కల్పిస్తోంది. వేసవిలో మాత్రమే అడవుల్లో లభించే ఇప్పపువును ఆదివాసీ మహిళలు సేకరించి, వాటి దారా తినుబండారాలను తయారు చేసి విక్రయిస్తూ ఎంతో లాభాన్ని, లాభానికి మించిన పేరుని సంపాదిస్తున్నారని మన్ కీ బాత్‌లో ప్రధాని ప్రశంసించారు.



# కనిపించిన నెలవంక

- ఇల వంక చూసే.. నెలవంక
- మత సామరస్యానికి ప్రతీక రంజాన్
- క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం
- రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ గ్రంథం అవతరణ..
- ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక సందేశాలు
- దానధర్మాల పండగ రంజాన్
- సుర్మాతో కళ్లకు కొత్త అందం
- నేడు ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్)
- ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబైన ఈద్గాలు, మజీద్‌లు..

-ఆదిలాబాద్, ప్రభాత సమాచారం

వివరాలు 4లో

దివ్య ఖురాన్ అవతరించిన మాసం రంజాన్. నియమ నిష్టలతో నెలరోజుల పాటు ప్రతీరోజు ఐదుసార్లు నమాజులు, ఉదయం సహర్‌తో ప్రారంభించి ఇఫ్తార్‌తో విరమణలతో కొనసాగిన 'రోజా' ఉపవాసాలకు నేటితో సెలవు పలకనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం ముస్లిం సోదరులు 'ఈద్-ఉల్-ఫితర్' రంజాన్‌ను జరుపుకోనున్నారు. ముస్లింలు జరుపుకొనే పండుగల్లో రంజాన్ ఒకటి. ఈ పండుగను ఈద్-ఉల్-ఫితర్ అని వ్యవహరిస్తారు. ఈ పండుగ ఫసలీ కాలమానం ప్రకారం రంజాన్ నెల మొదటి రోజు నుంచి ప్రారంభం అవుతుంది. ఆ రోజు రాత్రి చంద్రుడి దర్శనం చేసుకొన్నప్పటి నుంచి ముప్పై రోజులు ఈ పండుగ జరుపుకొంటారు. ముస్లిములందరు ఈ నెల రోజుల పాటు మహమ్మద్ ప్రవక్త బోధనలను భక్తి శ్రద్ధలతో పఠిస్తారు.









# ఘనంగా ఉగాది వేడుకలు

- వైభవంగా శ్రీ విశ్వావసునామ సంవత్సర వేడుకలు
- ఆలయాల్లో పంచాగ శ్రవణాలు
- ఇంటింటా సందేడే సందడి..
- ఉదయం నుంచేఆలయాలకుకు పోటెత్తిన భక్తులు

**బెల్లంపల్లి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం విశ్వవసునామ సంవత్సర ఉగాది పండగను పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మిఠాయి పంచుకుని వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి మాట్లాడుతూ... ఈ ఉగాది పండుగ బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను అందించాలని కోరారు. బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న శాసనసభ్యులు గడ్డం వినోద్ కు ఆయురారోగ్యాలు ఇచ్చి బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు, మీడియా మిత్రులకు, ప్రభుత్వ అధికారులకు, పోలీస్ సిబ్బందికి అన్ని శాఖల అధికారులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీర స్వామి, కనుకుంట్ల రాజేష్, కాసర్ల యాదగిరి, కిషన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**వాసవి క్లబ్, హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు..**

బెల్లంపల్లి వాసవి క్లబ్, బెల్లంపల్లి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ వేడుకలను సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అచ్చులాపూర్ వాస్తవ్యులు బ్రహ్మశ్రీ అప్పల శ్యాం ప్రణీత్ శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం మంత్రోచ్ఛరణతో అందరికీ ఉగాది పచ్చడ పంపిణీ చేశారు. పంచాంగ శ్రవణం చేసిన శ్యాంప్రనీత్ శర్మతో పాటు పట్టణంలోని పలు దేవాలయాలకు చెందిన అర్చకులకు పంచాంగాలు ఇచ్చి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పాల శ్యాం ప్రణీత్ శర్మ మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరు హిందూ ధర్మాన్ని కాపాడాలని, శ్రీరామ నామంను జపించాలని, కలిసిమెలిసి ఉండాలని కోరారు. ప్రతి రోజు భగవంతుని నామస్మరణ



చేస్తూ దేవాలయాలను సందర్శిస్తూ హిందూ ధర్మాన్ని ఆచరించాలని సూచించారు. ప్రతి ఒక్కరు భగవంతుని ఆశీర్వచనాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు నాగేష్, బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోడి రమేష్, టిఆర్ఎస్ నాయకులు కొమ్మెర లక్ష్మణ్, వాసవి క్లబ్ అధ్యక్షులు సామ మహేష్, సెక్రెటరీ అవునూరు సాయి, కోశాధికారి తాటిపల్లి సాగర్, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటిపల్లి రమేష్, అంతర్జాతీయ ప్రోగ్రాం విద్యాసాగర్, శిశు మందిర్ ఉపాధ్యక్షులు బల్ల లక్ష్మీనారాయణ, రాంజీ గోండు కాసర్ల తిరుపతి, వాసవి క్లబ్ అంతర్జాతీయ సభ్యులు బాల సంతోష్, రేణిగుంట శ్రీనివాస్, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు పాత భాస్కర్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

**మందమర్రిలో ఘనంగా ఉగాది వేడుకలు...**

**మందమర్రి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని ఆదివారం పట్టణం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు తమ ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలను అలంకరించారు. అనంతరం షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని తయారుచేసి సేవించారు. పర్వదినం సందర్భంగా పిండివంటలతో పట్టణం గ్రామాలు ఘుమఘుమలాడాయి. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణం, మండలంలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు, భక్తులతో ఆలయాలు కిక్కిరిసి పోయాయి. ఈ సందర్భంగా అర్చకులు వేద పండితులు





నూతన సంవత్సర పంచాంగ శ్రవణాన్ని గావించారు.

**ప్రజాసేవ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు...**

ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మార్కెట్ సెంటర్‌లోని హనుమాన్ ఆలయం ఎదురుగా ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉగాది పచ్చడి, బొబ్బట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్ మాట్లాడారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభుదేవ్, పట్టణ అధ్యక్షులు నందిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్, మండల అధ్యక్షులు సకినాల శంకర్, జావిద్ పాషా, నాగరాజులు పాల్గొన్నారు.

**మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు...**

పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉగాది వేడుకల్లో భాగంగా పట్టణంలోని పాత బస్టాండ్ లో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షుడు మిట్ట లక్ష్మణ్ పటేల్, ప్రధాన కార్యదర్శి పార్వతి రాజిరెడ్డిలు మాట్లాడారు. మున్నూరు కాపుల అభివృద్ధి కోసం సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో కృషి చేస్తుందన్నారు. గత పది సంవత్సరాల నుండి ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, పచ్చడి తీసుకున్న వారందరికీ ఆయురారోగ్యాలు, సర్వసంపదలు కలగాలని ఆకాంక్షించారు. సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాటిలో భాగంగా పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, పేద వధువులకు పుస్తే మట్టెలు, బట్టలు లాంటివి అందిస్తూ, సంఘం సేవా కార్యక్రమంలో నిరంతరం ముందుంటుందన్నారు. మండల స్థాయిలో కుల బాంధవుల సహకారం ఎంతో ఉందని, ఇదే స్ఫూర్తితో ఈ సంవత్సరం మున్నూరు కాపు కుటుంబాలు అన్ని రంగాల్లో రాణిస్తూ, ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకం సంతోష్, ఉపాధ్యక్షులు మిట్ట సూర్యనారాయణ, నాయకులు పోలు శ్రీనివాస్, గాండ్ల సంజీవ్, సకినాల శంకర్, తోట సురేందర్, బట్టు రాజ్ కుమార్, మాదాసు కుమార్, కడారి శ్రీధర్, సంగర్తి సంతోష్, సాతిని శ్రీనివాస్ రెడ్డి, పాదం రవీందర్, బద్రి సతీష్, బూబత్తుల శ్రీనివాస్, రేగుల శ్రీనివాస్, బీర వేణు, పుప్పాల శ్రీనివాస్, మల్యాల రమేష్, తోట బిక్షపతి, తిరుపతి లు పాల్గొన్నారు.

**వెంకటేశ్వరాలయంలో కాంగ్రెస్ నాయకుల పూజలు...**

పట్టణంలోని వేంకటేశ్వర ఆలయంలో కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు. తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహంత్ అర్జున్ కుమార్‌లు మాట్లాడారు. నూతన సంవత్సరంలో అందరికి మంచి జరగాలన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి దంపతులు, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కుటుంబ సభ్యులు బాగుండాలని పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. అంతేకాకుండా రానున్న రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామికి తెలంగాణ ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కేలా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల నాయకులు ఓరగంటి సురేందర్, మాసు పెద్దిరాజు, భీమరపు సదానందం, సంతోస్, కుమార్, విజయ కుమార్, రవి చిన్న, సంతోష్, శ్రీనివాస్, అంజి నాయక్‌లు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ ద్వారా ప్రజలకు
# ప్రధాని మోదీ మరింత చేరువ

**బెల్లంపల్లి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
మన్ కీ బాత్ వల్ల భారత ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ మరింత చేరువ అయ్యారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చిలుమున శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం నెన్నల మండల అధ్యక్షులు అంగలి శేఖర్, 210 బూత్ అధ్యక్షులు లింగంపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఘనపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రధాని మోదీ 2014లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని అప్పటినుండి ప్రతి నెల చివరి ఆదివారం ఆల్ ఇండియా రేడియోలో ప్రసారం చేస్తున్నారని తెలిపారు. భారత దేశ ప్రజల విజయాలను ఈ కార్యక్రమంలో పంచుకుంటారని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లో ఇప్ప పువ్వు లడ్డు గురించి మోదీ ప్రశంసించారని తెలిపారు. సామాన్య ప్రజల భావాలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంతోష్, గడ్డం వంశీ, స్వామి, శంకర్, రాజేష్, పవన్, మహేష్, బానేష్, హనుమంతు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

**ఖానాపూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మండల వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ ఆదేశానుసారం ఖానాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని గంగాయిపేట గ్రామంలో నిరుపేద ఇటుక బట్టి మహిళా కార్మికులకు చీరలు, పండ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ మహాజన్ జీ తేందర్ మాట్లాడుతూ... నిరుపేదలను ఆదుకునేందుకు వాసవి క్లబ్ ఎల్లవేళలా ముందుంటుందన్నారు. ఖానాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షులు చిటికేసి రవీందర్, ప్రధాన కార్యదర్శి చిటికేసి సతీష్ కుమార్, కోశాధికారి కూరగాయల సతీష్, జిల్లా మాజీ కోశాధికారి పాలెపు సుదర్శన్, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు మహాజన్ జలంధర్ గుప్తా కార్యదర్శి సామ లక్ష్మీనారాయణ, కటకం వేణుగోపాల్, కటకం అశోక్ కుమార్, రుద్రవర్ సాయి చరణ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# ఏఐసిడబ్ల్యూఎఫ్ ఆఫీస్ బేరర్‌గా అల్లి రాజేందర్



**మందమర్రి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐసిడబ్ల్యూఎఫ్) ఆఫీస్ బేరర్‌గా పట్టణానికి చెందిన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ నియమితులయ్యారు. గత మూడు రోజులుగా జార్కండ్ రాష్ట్రం రాంచీలో నిర్వహించిన మహాసభలకు సింగరేణి నుండి 30 మంది సిఐటియు యూనియన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ మహాసభలలో ఆఫీస్ బేరర్ లను ఎన్నుకోగా, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డిని ఉపాధ్యక్షుడిగా, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేజ్ బోర్డు కమిటీ సభ్యుడు మంద నరసింహా రావును కార్యదర్శిగా, యూనియన్ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్‌ను ఆఫీస్ బేరర్‌గా ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో ఎనిమిది మందికి వర్కింగ్ కమిటీలో స్థానం కల్పించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి మాట్లాడుతూ... రానున్న రోజుల్లో నూతన ఆఫీస్ బేరర్ల నాయకత్వంలో యూనియన్ నిర్మాణం పెంచే విధంగా కమిటీ పని చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మందమర్రి నుండి అల్లి రాజేందర్ ను ఏఐసిడబ్ల్యూఎఫ్ ఆఫీస్ బేరర్‌గా ఎన్నుకున్నందుకు ఫెడరేషన్ కమిటీకి, సిఐటియు రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బ్రాంచ్ ప్రతినిధికి ఫెడరేషన్‌లో అవకాశం కల్పించడం హర్షనీయమన్నారు. రానున్న రోజుల్లో రాజేందర్ మరింత ఉన్నత స్థానానికి ఎదిగి, యూనియన్ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అల్లి రాజేందర్‌కు బ్రాంచ్ తరపున శుభాకాంక్షలు తెలిపారు.



## ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం
# సర్వే కొనసాగుతోంది

**బెల్లంపల్లి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం అనువైన ప్రాంతాల్లో భూ సర్వే జరుగుతుందని బెల్లంపల్లి తహశీల్దార్ జోష్న పేర్కొన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు రెండు మూడు చోట్ల సర్వే చేశామని గుర్తు చేశారు. మరికొన్ని ప్రాంతాల్లోనూ ప్రభుత్వ భూములను గుర్తించడానికి సర్వే చేస్తామన్నారు. ఎలాంటి వివాదం లేకుండా ఉన్న భూములను ఎంపిక చేసి త్వరలోనే కలెక్టర్‌కు నివేదిక పంపిస్తామన్నారు.

## వినియోగదారులు విద్యుత్‌ను
# పొదుపుగా వాడుకోవాలి



**మంచిర్యాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
విద్యుత్ వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాకు ఉన్న విద్యుత్ కోటా కంటే ఒక మిలియన్ యూనిట్ల విద్యుత్ అదనంగా వాడకం పెరిగిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో వినియోగం మరింత పెరిగే అవకాశం ఉంటుందన్నారు. యాసంగి పంటలు చివరి దశకు చేరుతున్నాయని పంటలకు నీరందించాల్సి ఉంటుందని, దీంతో వినియోగదారులు, రైతులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు
## ఆలయాల్లో పూజలు, పంచాంగ శ్రవణాలు
## ఉగాది పచ్చడి పంపిణీ...

**ఆసిఫాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ఉగాది పండుగను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్ నార్ రమేష్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే హరీష్ బాబు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నూతన పంచాంగ శ్రవణాన్ని వేద పండితులు చదివి వినిపించారు. అన్నదాతలు వ్యవసాయ పనులకు అంకురార్పణ చేశారు. చేన్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి భూమాతకు నైవేద్యాలు సమర్పించారు.



# ఈద్గాను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ



**నిర్మల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ జానకి షర్మిల నిర్మల్ పట్టణంలోని ఈద్గాను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. ఈద్గా, మసీదులలో ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దాదాపు 350 మంది సిబ్బందితో బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ సంబధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రార్థనా సమయంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. వాహనాల కోసం తగినంత పార్కింగ్ స్థలాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో నిర్మల్ పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ముధోల్‌లో ఉగాది వేడుకలు



**ముథోల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
విశ్వవాసు నామ సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన ప్రయాణ ప్రాంగణంలో ముథోల్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని చేశారు. సీఐ మల్లేష్ ముఖ్య అతిథులుగా వచ్చి ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒకరికొకరు తెలుగునామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ పచ్చడి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పచ్చడి రుచుల కలయికతో పచ్చడి ఎలా స్వీకరిస్తామో సుఖ, దుఃఖాలు,మంచి చెడుల సందర్భాలలో ఒకరికొకరు అండగా ఉంటూ కలిసి మెలిసి ఉంటూ ఐక్యతను చూపాలని సూచించారు. ఉగాది పండుగ ఏ ఒక్క సమాజానికో సంబందించింది కాదని ప్రకృతి పండుగ పేర్కొన్నారు. ఈ ప్రకృతి పండుగైన నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు ,సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. పచ్చడి వితరణ కార్యక్రమాన్ని చేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంజీవ్ మాజీ సర్పంచ్ రాజేందర్ వెంకటపూర్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్,శ్రీనివాస్ గౌడ్, దేవోజీ భూమేష్, బీజేపీ మండల నాయకులుతాటేవర్ రమేష్, స్థానిక నాయకులు జీవన్,కిషన్ పటేల్ ,ప్రేమ్ నాథ్ రెడ్డి, బత్తినోళ్ళ సాయినాథ్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రం ప్రారంభం

**మందమర్రి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని సింగరేణి కేకే-1 డిస్పెన్సరీ సమీపంలో రూరల్ ఆటో డ్రైవర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం అసోసియేషన్ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలోని మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రయాణికులు వేసవిలో త్రాగునీటి కోసం ఇబ్బందులు పడే వారని వారి ఇబ్బందులు తీర్చేందుకు రూరల్ ఆటో స్టాండ్‌లో ఆటో డ్రైవర్స్, ఓనర్స్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల, పట్టణ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు దుర్గం సుధాకర్, అత్తి మల్లేష్, నల్లూరి మల్లేష్, మహేష్, రాజన్న, సత్తన్న, గంగారం, అశోక్, శ్యామ్, నర్సింగ్, శ్రీనివాస్, సాగర్, బాలు, మల్లేష్, శ్రీనివాస్, రామారావులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో
# ఘనంగా ఉగాది వేడుకలు



**నిర్మల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్కే కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ఉగాది ఉత్సవసమితి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జబర్దస్త్ టీం చేసిన స్కిట్లు అలరించాయి. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వేడుకలను తిలకించారు. ఉగాది పచ్చడిని ప్రజలకు అందజేశారు.

## అమ్మవారి మహోత్సవాలను
# విజయవంతం చేయాలి



**ఆసిఫాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
మహంకాళి అమ్మవారి మహొత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి పిలుపునిచ్చారు. రెబ్బన మండలం ఇందిరానగర్ గ్రామంలో వెలసిన శ్రీ కనక దుర్గా దేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థానంలో 12, 13వ తేదీలలో జరిగే మహంకాళీ అమ్మవారి జాతర పోస్టర్లను ఆదివారం కోవ లక్ష్మి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దేవర వినోద్, ఆలయ అధ్యక్షుడు తిరుపతి గౌడ్, కమిటీ సభ్యులు సంతోష్, శ్రీకర్ పాల్గొన్నారు.

# బైంసాలో ముందస్తు బందోబస్తు

**ముథోల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
రంజాన్ పండుగ సందర్భంగా నిర్మల్, భైంసాలోని ఈద్గాల వద్ద పోలీసులు ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశారు. బందోబస్తుల భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదివారం భైంసా, నిర్మల్‌లోని ఈద్గాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రార్థన స్థలాలు మందిరాలు, ప్రధాన కూడళ్ళు వద్ద పికెట్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 350 మంది పోలీసులు అధికారులతో పటిష్ట బందోబస్తులో ఉన్నారని చెప్పారు. భద్రత ఏర్పాట్లను పరిశీలించిన సంబధిత అధికారులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. సోమవారం ప్రార్థన సమయాల్లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. వాహనాల కోసం తగినంత పార్కింగ్ ఏరియాను కూడా ఏర్పాటు చేశామన్నారు.




**■ 'రోజా'కు ఇక సెలవు.. ■ ముస్తాబైన ఈద్గాలు.. మసీదులు ■ నేడు ఈద్-ఉల్-ఫితర్**



ముస్లీంలు అత్యంత పవిత్ర మాసంగా బావించే పండుగ రంజాన్, ముస్లీంలకు ముఖ్యమైన పెద్ద పండుగ రంజాన్ అంటే మనలో చెలరేగే చెడు. ఆలోచనలు, ఆధర్మ, అసత్యం లాంటి అరిషడ్వర్గాలను రూపిమాపేది. రంజాన్‌ను రమదాన్ అని కూడా అంటారు. హిందు వుల్లాగే ముస్లీంలు చంద్ర మాన క్యాలెండర్‌ను అనుసరిస్తారు. రంజాన్‌కు నెల రోజుల ముందు ప్రాంరభమైన ఉపవాల దీక్ష (రోజా) పండుగ ఒక రోజు ముందు ముగుస్తుంది. నెల మొదలైనప్పటి నుండి ఉపవాస దీక్ష (రోజా) ప్రారంభిస్తారు. ఇది ఎంత నిష్ఠగా చేస్తారంటే, ఆహర పానీయాలే కాదు, ఆఖరికి నోట్లో సహజంగా వచ్చే లాలాజలాన్ని కూడా మింగరు. సూర్యోదయానికి ముందు తిని, ఇక రోజంతా ఖాళీ కడుపుతో వుంటారు. సూర్యుడు అస్తమించిన తర్వాత పండ్లతో ఉపవాస దీక్ష (రోజా) విరమిస్తారు. అలా తెల్లవారుఝామున ఆహరం తీసుకోడాన్ని సహర్, అని అంటారు. సాయంత్రం దీక్ష పూర్తియిన తర్వాత తీసుకునే ఆహారాన్ని ఇఫ్తార్ అని అన్నారు. ఉపవాస (రోజా) భయ భక్తులు, శ్రద్ధాసక్తులు కలగడానికి ఉపవాస అవసరం.

రంజాన్ పర్వదినాల్లో రోజా పాటించడం ఉత్తమం. అని ఖూరాన్‌లో చెప్పినందున ముస్లీంలు ఇష్టంగా రోజా పాటిస్తారు. క్రమశిక్షణకు మారుపేరు రంజాన్. నెల మొత్తం నిష్ఠగా వుంటూ ఆధ్మాతిక చింతనతో గడుపుతారు. పండుగ పర్వది నాన్ని పురస్కరించుకోని ధనికులే కాదు. పేదవారు కూడా శక్తి కొద్దీ దానధర్మాలు చేస్తారు. రంజాన్ అమావాస్య చీకట్లను అధికమించి సాయంత్రం ఆకాశంలో నెల వంక (చాంద్) కనబడగానే మరుసటి రోజు ముస్లింలు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను చిన్న పెద్ద తేడా లేకుండా ఘనంగా జరుపుకుంటారు. పండగ రోజు ఉదయం స్తానాలు అచరించిన తరువాత ముస్లీంలు కొత్త బట్టలు దరించి, అత్తరు సెంటు, కంటికి సుర్మా పెట్టుకొని ఈద్గాకు వెళ్లేముందు కొద్దిగా అల్పాహారంగా సేమీయా తీసుకొని పట్టణంలోని ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక నమాజ్‌లు (ప్రార్ధన)లు చేస్తారు. నమాజ్ అనంతరం వయోబేదం లేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబాకర్ అని పండుగ శుభాకాంక్షలను తెలుపుకుంటారు. యావత్ ప్రపంచంలో ముస్లీంలు ఈ పండుగను అత్యంత భక్తి ప్రపత్తులతో ఆనందోత్సాహాలతో మధ్య జరుపుకుంటారు. రంజాన్ అంటేనే ప్రతి ఒక్కరికి గుర్తుకు వచ్చేది ప్రతి ముస్లిం ఇంట్లో తయారుచేసే ప్రత్యేక వంటకాలు హలీం, హరీస్, సేమీయా, డబల్‌క మీటా, కిరా, బిర్యాని, షీర్, ఖుర్మాల తీపితో పాటు ప్రత్యేక వంటకాలను తయారు చేసి భుజిస్తారు. వీటిని మతాలకు అతీతంగా అందరూ ఇష్టపడుతారు. రంజాన్ నెలలో ప్రతి ముస్లీం పేదవారికి దాన ధర్మాలు (జకాత్ ఫిత్రా) ఇస్తారు. పేదవారికి ఫిత్రా ఇవ్వడం వలన తన కుటుంబానికి మంచి జరుగుతుందని బావిస్తారు. రంజాన్ మాసం ప్రాంరంభం కాగానే ప్రతి రోజు ముస్లీంలు కఠోరమైన ఉపవాస దీక్షతో పాటు ప్రత్యేక తరవిక్ నమాజ్‌లతో ఖురాన్ గ్రాంధాన్ని పఠిస్తారు. రాత్రి వేళలలో ప్రత్యేక ప్రార్ధనలు, ఆధ్యాత్మీక భక్తి శ్రద్ధలతో నెల రోజులపాటు అల్లాహ్‌ను స్మరిస్తూ గడుపుతారు. ప్రతీ మనిషి మరణం తరువాత ప్రపంచంలో తాను చేసుకున్న తప్పులు, పొరపాట్లపై పై లోకంలో అల్లాహ్ ముందు సమాధానం ఇచ్చుకోవాలని అందుకు తగిన ప్రతిఫలం అనుభవించాల్సి ఉంటుంది. అందుకే తాను చేసిన తప్పులను క్షమించమని కోరిన భక్తులకు అల్లహ్ కరుణించి క్షమాభిక్ష పెడతాడని ముస్లింలు ప్రగాఢంగా నమ్ముతారు. అందుకే ఈ నెల రోజులు

## సందడిగా మారిన దుకాణ సముదాయాలు..

రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని వివిధ దుకాణ సముదాయాలు సందడిగా మారాయి. సోమవారం  రంజాన్ పండుగ నిర్వహించనున్న ముస్లీం సోదరులు వివిధరకాల సామాగ్రి కోసం దుకాణాల్లో కొనుగోళ్లు చేయడంతో మార్కెట్ ప్రాంతమంతా సందడి నెలకొంది.





**దివ్య ఖురాన్ అవతరించిన మాసం రంజాన్. నియమనిష్టలతో నెలరోజుల పాటు ప్రతీరోజు ఐదుసార్లు నమాజులు, ఉదయం సహర్‌తో ప్రారంభించి ఇఫ్తార్‌తో విరమణలతో కొనసాగిన 'రోజా' ఉపవాసాలకు నేటితో సెలవు పలకనున్నారు.. జిల్లా వ్యాప్తంగా సోమవారం ముస్లీంలు 'ఈద్-ఉల్-ఫితర్' రంజాన్‌ను ఘనంగా జరుపుకోనున్నారు.. ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనలు చేయనున్నారు. మత పెద్దలు ఆధ్యాత్మిక ప్రసంగాలు, ఖురాన్ సూక్తులు చేయనున్నారు.. రంజాన్ సందర్భంగా ఉదయం నుంచి పండగ వాతావరణం నెలకొననుంది.. ఒకరినొకరు 'ఈద్ ముబారక్..!' అంటూ  శుభాకాంక్షలు తెలుపుకోనున్నారు.. ఖర్జూరం, షీర్‌కుర్మాను తమ బంధవులకు, మిత్రులకు అందజేయనున్నారు.. ఈ పాటికే ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని ఈద్గాలను ముస్తాబు చేశారు. ప్రార్థనల కోసం షామియానాలు మైకులు, మంచినీటి వసతి ఏర్పాట్లు చేశారు.**

రంజాన్ మాస దీక్షల(రోజా)కు ముస్లీంలు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. మానవులను భయభక్తుల వారిగా తీర్చిదిద్దడం వారి మనసును పరి శుద్ధంగా మార్చడం అల్లాహ్ హృదయ పాపాలు, చెడుమార్గాలు తడబాటు చూపిస్తూ మంచి మార్గాల వైపు నడపించడమే రంజాన్ ఉపవాస దీక్ష అని ముస్లీంలు భావించడం వల్ల దీక్ష (రోజా) లకు అత్యంత ప్రాధా న్యత ఇచ్చి దీక్ష పాటిస్తారు. ఎవరైతే నెల రోజులు ధర్మ నిష్టతో ఆత్మ పరిశీలనతో, పరలోక ప్రతిఫలాపేక్షతో రంజాన్ రోజాలు పాటిస్తారో అతని పాపాలను అల్లాహ్ మన్నిస్తాడని దైవ ప్రవక్త అల్లాహ్ బోధించాడు.



## సన్మార్గం చూపే రంజాన్

### ముగిసిన రోజా ఉపవాస దీక్షలు

దైవిక భావనలతో, ధార్మిక చింతనలతో గడుపుతూ... 30 రోజుల పాటు రోజా ఉప వాస దీక్షలు, నిత్యం నమాజుల తర్వాత సోమవారం 'ఈద్- ఉల్-ఫితర్' (రంజాన్) పండుగ ను జిల్లా ప్రజలు నిర్వహించుకోనున్నారు. ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ సమయంలో ఉపవాస దీక్షలను ముగించారు. అనంతరం నెలవంక దర్శనంతో ఆనందోత్సాహాల మధ్య 'ఈద్-ఉల్-ఫితర్' (రంజాన్) వేడుకలు జరుపుకునేందుకు సన్నద్ధమయ్యారు. ఉమ్మడి జిల్లాలో రంజాన్ రోజున ఉదయం ఆయా ప్రాంతాల్లోని ఈద్గాలలో ప్రార్థనలు నిర్వహించడం ఆనవాయితీ. కాగా జిల్లాలోని ఈద్గాలను శుభ్రం చేసి, షామియానాలు, మంచినీటి వసతి కల్పించారు.



# వైభవంగా ఉగాది వేడుకలు

## పలువురికి ఉగాది పురస్కారాలు అందజేత

**మందమర్రి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
శ్రీ విశ్వవసు నామ ఉగాది పండుగను పురస్కరించుకొని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శిఖర ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది ఉత్సవం వేడుకల్ని పట్టణంలోని శ్రీ మంజునాథ గార్డెన్స్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బీసీ సంక్షేమ అధికారి, వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ పూజారి డింగరి కృష్ణ చైతన్య పంచాంగ శ్రవణం వినిపించారు. అనంతరం ప్రముఖ కర్త రచయిత్రి శ్రీమతి దరిపెల్లి స్వరూప, డాక్టర్ సుమన, చైతన్య, అల్లాడి శ్రీనివాస్ లు ఉగాది సందర్భంగా తమ కవిత్వాలను వినిపించారు. బీసీ అధికారి పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ... ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రతి ఏటా పదిమంది నిష్ణాతులైన వారిని గుర్తించి సత్కరించి ఉగాది పురస్కారం అందజేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఐఎన్‌టీయూసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కాంపెల్లి సమ్మయ్య మాట్లాడుతూ... శ్రీ విశ్వ వసు నామ ఉగాది సందర్భంగా అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతుగా చేయూత నందిస్తామన్నారు. ఈ సందర్భంగా చిన్నారి కళాకారులు బొడ్డుపల్లి అమూల్య, రూప, పూసాల వృంద, ఆయాన్, రోళ్ళ శ్రీముఖి, ప్రదర్శించిన నృత్యాలు పలువురిని అలరించాయి. అనంతరం ఉగాది పురస్కారం 2025 అవార్డులను అతిధుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమానికి శిఖర ఆర్ట్స్ అధినేత అంతడుపుల నాగరాజు అధ్యక్షత వహించగా ఉప్పులేటి నరేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పురస్కార గ్రహీతలు వీరే...**
మామిడిపల్లి బాపయ్య (మాజీ సర్పంచ్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు) దేవి భూమయ్య (ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షులు) దాగం మల్లేష్ (ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ) పోలు శ్రీనివాస్ (జేఏసీ కన్వీనర్ కరస్పాండెంట్) పిల్లి రవి (మేనేజింగ్ డైరెక్టర్) అల్లాడి శ్రీనివాస్ (ప్రముఖ రచయిత), గాండ్ల సంజీవ్ (ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్, సీనియర్ పాత్రికేయులు) లయన్ మద్ది వేణుగోపాల్ (సామాజిక సేవకులు) దేవర వినోద్ (ఆధ్యాత్మికత సామాజిక సేవకులు) సెగ్గం రాజలింగు (శ్రీ మంజునాథ గార్డెన్స్ అధినేత ) రేగుంట చంద్రకళ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్, అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ నెరువట్ల రాజలింగు, సిపిఐ నాయకులు మాజీ కౌన్సిలర్ రేగుంట చంద్రశేఖర్, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సకినాల శంకర్, సీనియర్ కళాకారులు సాదనవేణి ప్రభాకర్, ఎగ్గేటి రాజేశ్వర్ రావు, రాకం సంతోష్, ఉప్పులేటి గోపిక, అంతర్పుల మధు, సమిండ్ల లక్ష్మి, తోకల నిరోష, స్వప్న తదదితరులు పాల్గొన్నారు.

---

### పోచమ్మ ఆలయానికి

# నిధులు కేటాయిస్తా

### ఎమ్మెల్యే హరీష్ బాబు



**బెజ్జూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే హరీష్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతనమైన పోచమ్మ ఆలయం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి ఉగాది పచ్చడిని స్వీకరించారు. కొత్త సంవత్సరం ప్రజలకు మేలు జరగాలని పోచమ్మతల్లిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం బెజ్జూర్ రంగనాయక ఆలయాన్ని సందర్శించారు. ఎమ్మెల్యేకు మన్నేవారి సేవా సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. అసెంబ్లీలో మన్నేవారి సేవా సంఘం ఎదుర్కొంటున్న సమస్యను ప్రస్తావించినందుకు వారు ఎమ్మెల్యేను సన్మానించారు. తమ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. వెంట నాయకులు మనోహర్ గౌడ్, భాస్కర్, రాజు, సామర్ల తిరుపతి, జాడి దిగంబర్, నీలేష్ పాల్గొన్నారు.

---

# డీఎస్పీగా ఎంపికైన మహేందర్‌కు సన్మానం

**ముథోల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
బాసర మండలంలోని కిర్గుల్ (బి) గ్రామానికి చెందిన కరెండే మహేందర్ డీఎస్పీగా ఎంపిక కావడంతో పలువురు ఘనంగా సన్మానించారు. ఆదివారం గ్రూపు-1లో డీఎస్పీగా ఎంపికయ్యారు. కొన్ని రోజుల నుండి ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఈరోజు విడుదలైన గ్రూపు వన్‌లో డీఎస్పీగా నియామకం కావడంతో గ్రామస్తులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. పేద కుటుంబం నుంచి ఉన్నత స్థాయి అధికారి ఎదగడం గర్వకారణమని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు జంగం రమేష్ పి



ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేగంగాధర్ మాజీ ఎంపిటిసి శ్యాంసుందర్ ఉపాధ్యాయుడు జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

---

# ప్రచారానికి పరిమితమైన కాంగ్రెస్, బీజేపీ నేతలు

## మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కేవలం హోర్డింగ్‌ల ద్వారా ప్రచారానికే పరిమితమయ్యారు తప్ప ప్రజా సంక్షేమం పై దృష్టి సారించడం లేదని మాజీ మంత్రి, జోగు రామన్న ఫైర్ అయ్యారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కాలనీలకు చెందిన 200 మంది బీజేపీ, కాంగ్రెస్ యువకులు రామన్న సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి



పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ ఉగాది పర్వదినాన పలువురు యువకులు కాంగ్రెస్, బీజేపీలపై అసహనాన్ని వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ లోకి రావడం శుభ పరిణామం అన్నారు. ప్రజా సంక్షేమానికి పని చేయాల్సిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజలపై బెదిరింపులకు పాల్పడటం తగదన్నారు.

---



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం**
**- యువత మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..**
**- అత్యవసర పరిస్థితులలో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలి**

**మందమర్రి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల తుర్కపల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం రామగుండం సిపి అంబర్ కిషోర్ జా ఆదేశాల మేరకు వివిధ అంశాలపై కళాజాత బృంద ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. గ్రామాలలో బాల్య వివాహాలు జరిగినట్లయితే పోలీసులకు, ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. యువత గంజాయి, గుట్కా లాంటి మాదక ద్రవ్యాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మద్యం మత్తులోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో డయల్ 100 సేవలను విని యోగించుకోవాలని చెప్పారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో పయనిస్తూ తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

---

# మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి సహకరిస్తా

**- గణేష్‌నగర్‌లో మున్నూరు కాపు సంఘ భవనం, ఫంక్షన్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే**
**- 20 ఏళ్ల పాటు గణేష్‌నగర్‌లోనే నివాసం ఉన్నాను. పుట్టి పెరిగిన గడ్డను మరువను**
**- సంఘ అభివృద్ధికి దశలవారీగా నిధులు ఇస్తా**



**ముథోల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
భైంసాలోని గణేష్ నగర్‌లో కాపు సంఘం ఆధ్వర్యంలో దాదాపు రూపాయల నిధులతో నిర్మించిన సంఘ భవనం, ఫంక్షన్ హాల్‌ను ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రారంభించారు. సంఘంలో డబ్బులు లేకున్నా కమిటీ సభ్యులు అంతా కలిసి పెద్ద మొత్తంలో డబ్బు పోగు చేసి, నియోజకవర్గంలో ఎక్కడలేని విధంగా సంఘ భవనం ఫంక్షన్ హాల్ ను నిర్మించడం అభినందనీయమని ఆయన అన్నారు. తనకు గణేష్ నగర్ అంటే తన పుట్టిన గడ్డకంటే ఎక్కువగా అభిమానిస్తానని, తన బాల్యమంతా ఇక్కడే గడిసిందని అన్నారు. 10 లక్షల రూపాయల ఎంపి నిధులు ప్రస్తుతం ఇవ్వనున్నట్లు చెప్పారు. వచ్చే సంవత్సరం మరికొన్ని నిధులు ఇస్తానన్నారు. కార్యక్రమం లో మున్నూరు కాపు సంఘ ప్రముఖులు, ఆయా పార్టీ ల మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వివేక్‌కు మంత్రి పదవి..?

- నలుగురి పేర్లతో గవర్నర్‌కు జాబితా
- నలుగురిలో బలంగా వినిపిస్తున్న వివేక్ పేరు
- దాదాపు మంత్రి ఖాయమైనట్లు విశ్వసనీయ సమాచారం
- ఏప్రిల్ 3న మంత్రివర్గ విస్తరణ
- గవర్నర్‌తో సీఎం రేవంత్ చర్చలు
- ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఫిక్స్
- మరో రెండు పదవులు పెండింగ్



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తున్న మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్టు తెలుస్తోంది. ఉగాది పండగ వేళ విస్తరణ దిశగా మరో ముందడుగు పడింది. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావులతో కలిసి రాజ్ భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గవర్నర్‌తో గంటపాటు చర్చించారు. కేబినెట్ విస్తరణ గురించే సీఎం రేవంత్ గవర్నర్ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. కొత్త మంత్రుల జాబితా కూడా గవర్నర్‌కు అందజేసినట్లు చర్చ జరుగుతోంది.

**ఏప్రిల్ 3న ముహూర్తం ఫిక్స్**



కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని.. ఉగాది తర్వాత మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని గత కొన్ని రోజులుగా రాష్ట్ర రాజకీయాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌తో భేటీ కావడం ఆ వార్తలకు మరింత బలం చేకూరుస్తోంది. 2025, ఏప్రిల్ 3న మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కొత్తగా నలుగురుమంత్రులుగా ప్రమాణం స్వీకారం చేస్తారని సమాచారం. గవర్నర్ సీఎం రేవంత్ భేటీ కావడంతో కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైందన్న ప్రచారం ఊపందుకుంది. ప్రస్తుతం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. దాదాపు 15 నెలలుగా కేబినెట్ విస్తరణ పెండింగ్‌లో ఉండటంతో ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే విస్తరణ చేపట్టాలని రాష్ట్ర నాయకత్వం, హైకమాండ్ సూత్రపాయంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల ఢిల్లీలో పార్టీ పెద్దలతో రాష్ట్ర నేతలు భేటీ అయ్యి మంత్రివర్గ విస్తరణపై చర్చించారు. సామాజిక సమీకరణాలు, క్యాస్ట్ ఈక్వేషన్స్ వంటి అన్నిఅంశాలను పరిగణలోకి తీసుకుని ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించాయి. ప్రస్తుతం నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేదు. దీంతో ఈ జిల్లాలకు కేబినెట్‌లో అవకాశం కల్పించే అవకాశం ఉంది.

**చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు ఛాన్స్ అంటూ చర్చ..**

ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రస్తుతం ఎవరూ మంత్రివర్గంలో లేరు. దీంతో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి దాదాపుగా మంత్రి పదవి ఖరారైపోయిందనే ప్రచారం ఉంది. మంత్రి పదువుల రేసులో నలుగురు ముందు వరుసలో ఉన్నారు. ఇప్పటి వరకు అధికారికంగా మంత్రి పదవుల జాబితాను ప్రకటించలేదు. దీంతో ఆమాత్య యోగం ఎవరికీ దక్కుతుందోనని కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## అమ్మవారికి వెండి వీణ బహూకరించిన భక్తులు



**ముథోల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
బాసర శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారికి దాతలు వెండి వీణను బహూకరించారు. నిజామాబాద్ జిల్లాలోని నవ్య భారతి గ్లోబల్ హై స్కూల్ సంస్థ చైర్మన్ క్యాతం శ్రీదేవి సంతోష్ దంపతులు అమ్మవారికి రూ.5 లక్షలతో 4 కేజీల వెండితో తయారు చేయించిన వెండి వీణను బహూకరించారు. అమ్మవారికి భక్తులు సమర్పించిన వెండివీణకు ఆలయ అర్చకులు పూజలు చేశారు. దాతలకు అమ్మవారి తీర్థ ప్రసాదం అందజేసి వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ అమ్మవారికి మొక్కుల రూపంలో వెండి వీణ అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## ప్రైవేట్ వ్యక్తులకు వాహనాలు ఆపే అధికారం లేదు

### ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి

**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ప్రైవేట్ వ్యక్తులకు వాహనాలను ఆపే అధికారం లేదని, అలా చేసిన ఒక ఎంవీఐ అధికారి ప్రైవేట్ డ్రైవర్ యుగందర్‌పై కేసు నమోదు చేశామని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. శనివారం భోరజ్ చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న ఒక ఎంవీఐ అధికారి ప్రైవేట్ డ్రైవర్ యుగందర్ ప్రైవేటు వ్యక్తి వాహనాలు ఆపి ధ్రువపత్రాలు అడగ్గా హైవే పెట్రోల్ గమనించి జైనథ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు.. చెక్ పోస్టు, టోల్ ప్లాజాల వద్ద ప్రైవేటు వ్యక్తులు, అధికారుల ప్రైవేట్ డ్రైవర్లు వాహనాల ఆపడానికి, తనిఖీలు చేయడానికి అనుమతి లేదని పేర్కొన్నారు. ఇక నుంచి ఏ శాఖ అధికారికి సంబంధించిన ప్రైవేటు వ్యక్తులు అనధికారంగా వాహనాలు ఆపిన, తనిఖీలు చేసిన, సంబంధిత అధికారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారని తెలిపారు.

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తా
- ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

**చెన్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ చెన్నూరు నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉగాది పండగను పురస్కరించుకుని పంచాంగ శ్రవణం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ. 40 కోట్ల వ్యయంతో గోదావరి నది నుంచి చెన్నూరు ప్రజలకు తాగునీరు అందించేందుకు గాను ప్రణాళికలు తయారు చేశామన్నారు. ఇందులో భాగంగా అమృత్ 2.0 పథకం ద్వారా ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో నియోజకవర్గానికి రెండు టీఎంసీల నీటిని ఇవ్వాలని కోరామన్నారు. సానుకూలంగా స్పం దించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 2 టీఎంసీల నీటిని అందించేందుకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అటవీ శాఖ అనుమతులు రాక చాలా చోట్ల వంతెనల నిర్మాణాలు జరగడం లేదని ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రభుత్వ భూములను అటవీ శాఖకు ఇచ్చి వంతెనల నిర్మాణాలకు అనుమతులు తీసుకురావాలని కోరానని తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై ఆరా తీస్తూ ట్రాఫిక్ నియంత్రణకు అధికారులు కృషి చేయాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న బైపాస్ రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించి రహదారిని పూర్తి చేయిస్తానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలు పుతూ అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి, సీతక్క, చిత్రపటాలకు పాలాభిషేకం



**ఖానాపూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంలో లంబాడా భాష, గోరు బోలి భాషను, రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చేందుకు, ఏకగ్రీవ తీర్మానం చేసిన నేపథ్యంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలో లంబాడా సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం గోరు బోలి భాషను, ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా, సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఆదివారం తెలంగాణ చౌక్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆదివాసి చైర్మన్ బాణావత్ గోవింద్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు జాదవ్ వెంకట్రావు, బుఖ్య గోవింద నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, కడార్ల గంగ నరసయ్య, జరుపుల రాజేశ్వర్, రాము, గుగులావత్ రాజేందర్ నాయక్, బాణావత్ రామచంద్రనాయక్, నెహ్రూ నాయక్, ప్రేమ్ దాస్, రాము, బాపురావు పాల్గొన్నారు.



## రంజాన్ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే

**ఖానాపూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం రంజాన్ ఏర్పాట్లను పరిశీలించారు. కావాల్సిన ఏర్పాట్లు సమీక్షించాలని మున్సిపల్ సిబ్బందిని ఆయన ఆదేశించారు. సోమవారం జరగబోయే రంజాన్ పండుగలో ఎటువంటి కొరతలు లేకుండా చూడాలని, అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్లు రాజుర సత్యం, అంకం రాజేందర్, మధిర సత్యనారాయణ, జహీర్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## ఇక నుంచి పెళ్లికి రెండు వాహనాలే..!

- ఉగాది వేళ పార్డీ (బి) గ్రామస్తుల తీర్మానం
- పెళ్లికొడుకు అదనపు వాహనం వాడితే ఐదు వేల రూపాయాల జరిమానా

**బోథ్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
సోనాల మండలంలోని పార్టీ (బి) గ్రామస్తులు ఆదివారం ఉగాది కొత్త సంవత్సరం రోజున గ్రామ పెద్దల సమక్షంలో ఇక నుంచి (ఎర్రబొట్టుకు) రెండు వాహనాలతో మాత్రమే వెళ్లాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పెళ్లికూతురి ఇంటికి కార్యక్రమానికి వెళ్లే సమయంలో రెండు వాహనాల్లో మాత్రమే వెళ్లాలని, ఒకవేళ పెళ్లికొడుకు అదనపు వాహనం పెడితే దానికి ఇంటి యజమాని ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తారని తెలిపారు. పెళ్లి కానుకల గురించి చర్చిస్తూ ఇప్పటి నుంచి వస్త్రాలు చేయవద్దని దానికి బదులుగా వీలైనంత ఆర్థిక సహాయం చేయాలన్నారు. రక్తసంబంధం ఉన్న అక్కాచెల్లెలు, బిడ్డలు మాత్రమే వస్త్రాలు చేసుకోవాలని గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## ఉగాది పంచాంగ శ్రవణం

**మంచిర్యాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం వేడుకలు నిర్వహించారు. కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని, దేవి దేవతల కరుణాకటాక్షాల కలిగి, అందరి జీవితాల్లో ఆనందాలు నింపాలని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖలు ఆకాంక్షించారు. అనంతరం ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవి శాఖ అధికారి ఆశిష్ సింగ్, పోలీస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## షడ్రుచుల సమ్మేళనమే ఉగాది

### ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

షడ్రుచుల సమ్మేళనమే మన తెలుగు ఉగాది నూతన సంవత్సర పండుగ అని, ఈ సంవత్సరం మంచి చేసిన వారికి 100 శాతం మంచి జరుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌక్‌లోని సరస్వతి శిశు మందిర్ వద్ద ఆదివారం నిర్వహించిన తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస, శారదా మాత, స్వామి వివేకానంద చిత్ర పటాలకు పులమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ప్రజలకు ఉగాది పచ్చడి, గుడాలు పంపిణీ చేశారు. లాలా మున్న, రవి, ఆకుల ప్రవీణ్, వేదవ్యాస్ పాల్గొన్నారు.

## వేంకటేశ్వరాలయంలో కాంగ్రెస్ నాయకుల పూజలు

**మందమర్రి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు. తెలుగు సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహంత్ అర్జున్ కుమార్ లు మాట్లాడారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి దంపతులు, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కుటుంబ సభ్యులు బాగుండాలని పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. అంతేకాకుండా రానున్న రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ స్వామికి తెలంగాణ ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కేలా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కాంగ్రెస్, దాని అనుబంధ సంఘాల నాయకులు సురేందర్, మాసు పెద్దిరాజు, భీమరపు సదానందం, చిన్న, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ



## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్

**ఖానాపూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

భారతదేశం భిన్న సంస్కృతులకు నిలయమని, మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం, ఖానాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూసుఫ్ ఖాన్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరూ సోదర భావంతో పండగ సంతోషంగా జరుపుకోవాలని కోరారు. జహీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, అంకం రాజేందర్, వైస్ చైర్మన్ కావలి సంతోష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మజీద్, గంగ నరసయ్య ఉన్నారు.

# లబ్ధిదారుల సమస్యలను పరిష్కరిస్తా



## ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

**మందమర్రి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని డబుల్ బెడ్ రూం గృహాల్లో నెలకొని ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం పట్టణంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్లను సందర్శించారు. లబ్ధిదారులు పలు సమస్యలను విన్నవించారు. విద్యుత్ ఏఈతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి గృహాలకు వి ద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే అక్కడే ఉన్న మున్సిపల్ కమిష నర్ రాజలింగును తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ఎమ్మె ల్యే మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుం ద న్నారు. లాటరీ పద్ధతి ద్వారా డబుల్‌బెడ్‌రూం గృహాల లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ గౌడ్, సుదర్శన్, సదానందం యాదవ్, పాల్గొన్నారు. ఫముస్లిం సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. పట్టణంలోని 1వ జోన్ అస్రా మసీదులో ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. రంజాన్ పండగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ముస్లిం పెద్దలు పలు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. మహ్మద్ గులాం, లతీఫ్, ఎండీ ఇసాక్ పాల్గొన్నారు.

# ముధోల్ మండలంలో పంచాంగ శ్రవణం



**ముథోల్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

తెలుగు వారి నూతన సంవత్సరం విశ్వావసు నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని ముథోల్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉగాది పండుగ ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ముక్తాదేవి గల్లి లోని నల్ల హనుమాన్ ఆలయంలో, హిందు వాహిని, హిందు ఉత్సవ కమిటీ, గ్రామ బిడిసి ఆధ్వర్యంలో పశుపతి నాథ్ ఆలయంలో వేదపండితులు ప్రకాష్ శాస్త్రి మంత్రోచ్ఛారణల మధ్య పురోహితులు దిగంబర్ దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రకాష్ శాస్త్రి, ప్రణీత్ మహరాజ్ పంచాంగ శ్రవణం గావించారు. ఈ పూజ కార్యక్రమంలో పంచాంగ శ్రవణంలో ముక్తాదేవి గల్లి వాసులు, హిందు వాహిని, హిందు ఉత్సవ కమిటీ, గ్రామ వీడిసి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో అగ్నిప్రమాదం.. వడ్రంగి వర్క్‌షాపులు దగ్ధం

**కుంటాల, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కుంటాల మండలం ఓలా గ్రామంలో శనివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో వడ్రంగులకు చెందిన మూడు వర్క్‌షాప్‌లు కాలిపోయాయి. దుకాణ యజమానుల ప్రకారం, దెబ్బతిన్న ఆస్తి విలువ రూ.40 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో తమ వర్క్‌షాప్‌లు బూడిదయ్యాయని వడ్రంగులు రాజశేఖర్, రంజిత్, రాకేష్ పేర్కొన్నారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునే సమయానికి ఆస్తి కాలిపోవడంతో అగ్నిమాపక యంత్రాలను పిలిపించారు. కానీ ఫలితం లేకపోయింది. అగ్ని ప్రమాదం కారణంగా వర్క్‌షాప్‌లలో ఉంచిన పరికరాలు, ఫర్నిచర్ కాలిపోయిందని వడ్రంగులు తెలిపారు. దెబ్బతిన్న ఆస్తి విలువ దాదాపు రూ.40 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అంబేద్కర్ జయంతి విజయవంతం చేయాలి

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఇంద్రవెల్లి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని అంబేద్కర్ భవ నంలో వచ్చే నెల 14న జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. ఆది వారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ సంఘాల నాయకులతో కలసి జయంతి ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే నెల 14 ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జరిగే అంబేద్కర్ జయంతి ఉత్స వాలకు మేధావులు, కార్మికులు, కర్షకులు, కవులు, కళా కారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పండగలు కలిసిమెలిసి జరుపుకోవాలి

## ఉగాది వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ అఖిల్ మహాజన్ దంపతులు



**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

కుల మతాల భేదం లేకుండా అందరూ పండగలను కలిసిమెలిసి జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. స్థానిక శ్రీ రామచంద్ర గోపాల కృష్ణ మఠంలో సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఉగాది వేడుకలకు జిల్లా ఎస్పీ సతీ సమేతంగా పాల్గొన్నారు. ఎస్పీ దపంతులకు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. ముందుగా మఠాధిపతి శ్రీయోగానంద సరస్వతి స్వామితో కలిసి ఆలయంలో ఎస్పీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ కూడా సుఖ సంతోశాలతో, ఆయురాగోగ్యలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, సీఐ సునీల్ కుమార్, జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గెడం మాధవ్, కోశాధికారి పడకంటి సూర్యకాంత్, సమితి కార్యనిర్వాహక కార్యదర్శి కందుల రవీందర్, సంజీవ్, రాజు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సోమవారం జరిగే రంజాన్ పండగ సందర్భంగా ఆదిలాబాద్‌లోని ఈద్గా మైదానాన్ని ఎస్పీ పరిశీలించారు. మైదానంలో ముస్లింలు ప్రార్థన చేసే ప్రాంతాన్ని డిఎస్పీ జీవన్ రెడ్డి, సీఐ సునీల్ కుమా ర్‌తో కలిసి పరిశీలించి అక్కడ ఏర్పా ట్లపై ఆరా తీశారు. ప్రార్థన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు

**మందమర్రి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**

మందమర్రి మండల రూరల్ ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రయాణికుల దృష్ట్యా ఇదివరకు చాలా దూరం నుంచి ప్రయాణించి మన మారుమూల గ్రామ ప్రాంతాలకు వచ్చేవారికి ముఖ్యంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల ప్రయాణికులు ఆటో స్టాండ్ వద్ద ఇబ్బంది పడుతున్నట్లు గమనించిన మందమర్రి మండల రూరల్ ఆటో స్టాండ్ డ్రైవర్స్, ఓనర్స్ అంతా కలిసి ఈరోజు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏసీ లేకుండా ఉండలేకపోతున్నారా..

ఏసీ లేకుండా ఒక్క నిమిషం కూడా బతకలేమని చెప్పేవాళ్లు చాలా మంది ఉన్నారు. కానీ నిరంతరం ఏసీ గాలి పీల్చుకోవడం వల్ల తమ ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరమో పట్టించుకోరు. AC గాలి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతుంది. అందువల్ల వీలైనంత తక్కువగా ఏసీని ఉపయోగించడం మంచిది అని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఎప్పుడూ ఏసీలో ఉండేవారు బయటి వాతావరణంలో ఎక్కువసేపు ఉండలేరు. ఒకసారి ACకి అలవాటు పడ్డాక దాని నుండి దూరంగా ఉండలేరు. శరీరం బయటి వాతావరణానికి స్పందించని పరిస్థితి ఏర్పడుతుంది.

**డీహైడ్రేషన్‌కు గురవుతారు:**

ఎయిర్ కండిషనింగ్‌ను తరచుగా ఉపయోగించడం వల్ల ఆరోగ్యానికి హానికరం మాత్రమే కాదు చర్మానికి కూడా హాని కలుగుతుంది. అందుకే ఇంటిని చల్లగా ఉంచుకోవడానికి ACకి బదులుగా సహజ పద్ధతులను ఉపయోగించవచ్చు. AC కారణంగా ఆస్తమా వంటి తీవ్రమైన ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇప్పటికే ఆస్తమాతో బాధపడుతుంటే ఎక్కువసేపు ఏసీ వాడకుండా ఉండాలి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ఏసీలో ఎక్కువసేపు కూర్చోవడం వల్ల డీహైడ్రేషన్‌కు గురవుతారు. ముఖ్యంగా వేసవిలో ఈ సమస్య నుండి మిమ్మల్ని రక్షించుకోవడం చాలా ముఖ్యం. ఏసీలో ఎక్కువ సమయం గడపడం వల్ల అలెర్జీ రైనటిస్ వచ్చే అవకాశం ఉంది. ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఈ గాలి శ్వాసనాళం ద్వారా ఊపిరితిత్తులలోకి ప్రవేశించి అనేక రకాల శ్వాసకోశ సమస్యలను కలిగిస్తుంది. ఏసీని ఎక్కువగా వాడటం వల్ల కొంతమందికి తల తిరగడం, వాంతులు లేదా తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి.

# నీతా అంబానీ ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదే..

మహిళా దినోత్సవం సందర్భంగా నీతా అంబానీ తన ఫిట్‌నెస్ సీక్రెట్ గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. కాలంతో పాటు శరీరంలోనూ మార్పులు చోటు చేసుకుంటాయని, కండరాలు, ఎముకల సాంద్రత తగ్గిపోతుందని, అన్నింటినీ బ్యాలెన్స్ చేసుకోవాలని నీతా అంబానీ చెబుతున్నారు. నడక అనేది శరీరానికి శక్తిని ఇస్తుందని, బలం, మెటాబాలిజం తగ్గుతున్నట్లు అనిపిస్తే ఎక్కువ జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా 60 ఏళ్ల తర్వాత లెగ్ వర్కౌట్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. లెగ్ వర్కౌట్ అంటే తనకు ఎంతో ఇష్టమని నీతా అంబానీ చెప్పుకొచ్చారు. తాను ఓ నర్తకిని అని, ఆరు సంవత్సరాల వయసు నుంచే భరతనాట్యం చేస్తున్నానని నీతా అన్నారు.

**7 వేల స్టెప్స్ వరకు నడుస్తానని...**

కొన్ని రోజులు కాళ్లు, కొన్నిసార్లు శరీరంపై భాగాలపై దృష్టి పెడతానని చెప్పారు. అంతేకాకుండా నీతా అంబానీ వారానికి ఐదు నుంచి ఆరు రోజులు వ్యాయామం చేస్తానని చెప్పారు. వాకింగ్, బాడీ ఫ్లెక్సిబిలిటీ, యోగా, స్ట్రెంత్‌ని పెంచడంపై దృష్టి సారిస్తారట. కొన్ని రోజుల పాటు ఒక గంట డాన్స్ కూడా చేస్తానని చెప్పారు. డాన్స్ చేయటం అంటే తనకు చాలా ఇష్టమని చెబుతున్నారు. ఏదైనా టూర్‌లో ఉంటే కనీసం 5 నుంచి 7 వేల స్టెప్స్ వరకు నడుస్తానని చెప్పారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ఆహారం విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. అలాగే తనకు సమతుల్య ఆహారం ఇష్టమని, తాను శాఖాహారినని, సహజమైన, ఆర్గానిక్ ఫుడ్ అంటే ఇష్టమని నీతా చెప్పారు. ప్రతి ఒక్కరు ప్రోటీన్ తీసుకోవడం చాలా ముఖ్యమని, చక్కెరకు దూరంగా ఉండాలని నీతా చెబుతున్నారు. వ్యాయామం తనను రిలాక్స్‌గా ఉంచుతుందని, వ్యాయామం



తర్వాత రోజంతా నేను మరింత పాజిటివ్‌గా ఉంటానని అంటున్నారు. వ్యాయామంతో ఆనందం హార్మోన్లు ఉత్పత్తి అవుతాయని, ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. బరువు ఎత్తడం మాత్రమే కాదు మన వాళ్లతో రోజంతా గడపాలంటే చాలా బలం కావాలి. వయసు పెరిగే కొద్దీ జీవించడం నేర్చుకోవాలని నీతా అంబానీ అంటున్నారు. 61 ఏళ్ల వయసులో నేను ఇవన్నీ చేయగలిగినప్పుడు మీరు చేయగలరని నీతా అంటున్నారు. అవసరాలను అర్థం చేసుకుని వ్యవహరించాలి. రోజుకి 30 నిమిషాలు వారానికి నాలుగు రోజులు అయినా వ్యాయామంపై దృష్టి పెట్టాలని సలహా ఇస్తున్నారు. మీలో బలం ఉన్నప్పుడు మిమ్మల్ని ఎవరు ఆపలేరు. కాబట్టి మొదటి అడుగు మీ ఆరోగ్యం కోసం వేయండి, ముందుకు సాగండి అని నీతా అంబానీ అంటున్నారు. వయసు అనేది ఒక సంఖ్య మాత్రమే. అన్ని వయస్సుల వారు ఆరోగ్యానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని నీతా అంబానీ తెలిపారు. అంతేకాకుండా జీవనశైలి, ఆహారపు అలవాట్లతోపాటు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని నీతా అంబానీ చెప్పుకొచ్చారు. అప్పుడే ప్రతీ ఒక్కరు ఆరోగ్యంతో మరింత దృఢంగా ఉంటారని, దీంతో మరిన్ని విజయాలు సాధిస్తారని నీతా అంబానీ ఆకాంక్షించారు.

## రోజూ గుమ్మడికాయ రసం తీసుకుంటే

# రోగాలన్నీ మాయం



కూరగాయలలో చాలా రకాలు ఉన్నాయి. వాటిలో బూడిద గుమ్మడికాయ ఒకటి. ఇది కేవలం కూరగాయ మాత్రమే కాదు అన్ని వ్యాధులను నయం చేసే ఔషధం కూడా. గుమ్మడికాయ అనేక ఔషధ గుణాలతో నిండిన అత్యంత పోషకమైన ఆహారం. దీనిని ఆయుర్వేదంలో బాగా ఉపయోగిస్తారు. అంతేకాకుండా గుమ్మడికాయ రసం పోషకాలతో నిండి ఉంటుంది. ఇది ఐరన్, కాల్షియం, భాస్వరం, జింక్, మెగ్నీషియం, రాగి ఖనిజాలను కలిగి ఉంటుంది. నియాసిన్, థియామిన్, విటమిన్ సి, రిబోఫ్లేవిన్ వంటి విటమిన్లకు మూలం. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని..
దీని రసం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఖాళీ కడుపుతో గుమ్మడికాయ రసం తాగడం వల్ల వ్యాధులను దూరంగా ఉంచవచ్చు. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. అంతేకాకుండా ఈ జ్యూస్‌ను రోజూ తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ ఉండదు.

గుమ్మడికాయ దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుమ్మడికాయలోని విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ కంటెంట్ బరువు తగ్గడానికి సహాయపడతాయి. నిద్రలేమితో బాధపడేవారికి బూడిద గుమ్మడికాయ రసం మంచి ఎంపిక

ఈ జ్యూస్‌ని క్రమం తప్పకుండా తీసుకుంటే నిద్రలేమి సమస్య నుండి బయటపడవచ్చు. రోజూ గుమ్మడికాయ రసం తీసుకోవడం వల్ల వాత, పిత్త దోషాలు సమతుల్యం అవుతాయి. ఈ కూరగాయలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుమ్మడికాయ రసం తాగడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. కిడ్నీలో రాళ్ల సమస్య తగ్గుతుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల యూటీఐ తగ్గుతుంది. రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరం నుండి మలినాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. సైనస్ సమస్యలు తగ్గుతాయి.

# శనగలను నీటిలో నానబెట్టి తింటే మంచిదా?

శనగపప్పులో లభించే మంచి పోషకాలు అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను తొలగించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. శెనగలను మీ ఆహార ప్రణాళికలో వివిధ మార్గాల్లో చేర్చవచ్చు. కొంతమంది శనగపప్పును నీటిలో నానబెట్టి తినడానికి ఇష్టపడతారు, మరికొందరు ఉడికించిన శనగపప్పును తినడానికి ఇష్టపడతారు. పప్పులను తినడం వల్ల శరీరానికి ఎలా ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో తెలుసుకుందాం.

**నానబెట్టిన శనగపప్పు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు**

రాత్రంతా నీటిలో నానబెట్టిన శనగపప్పు తినడం ద్వారా రోగనిరోధక శక్తిని చాలా వరకు బలోపేతం చేసుకోవచ్చు. మధుమేహ రోగులు కూడా



నానబెట్టిన శనగపప్పు తినమని సలహా ఇస్తారు. నానబెట్టిన శనగపప్పు శరీర శక్తి స్థాయిలను పెంచడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచాలనుకున్నా లేదా బరువు తగ్గించే ప్రయాణాన్ని సులభతరం చేయాలనుకున్నా, నానబెట్టిన శనగలు ప్రయోజనకరంగా ఉంటాయి.

ఉడికించిన శనగపప్పు ఆరోగ్యానికి మేలు చేస్తుంది ఉడికించిన శనగపప్పు ఆరోగ్యానికి కూడా ఒక వరం అని నిరూపించవచ్చు. ఎముకల ఆరోగ్యాన్ని, కండరాల ఆరోగ్యాన్ని బలోపేతం చేసుకోవాలనుకుంటే, ఉడికించిన శనగపప్పు తినడం ప్రారంభించండి. కీళ్ల నొప్పుల సమస్య నుండి బయటపడటానికి ఉడికించిన శనగపప్పు కూడా తినవచ్చు. దీనితో పాటు, ఉడికించిన శనగపప్పు కడుపు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. జీర్ణ శక్తిని మెరుగుపరచుకోవాలనుకుంటే లేదా బరువు తగ్గాలనుకుంటే లేదా శరీరాన్ని బలోపేతం చేసుకోవాలనుకుంటే, నీటిలో నానబెట్టిన శనగపప్పు మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.



# పచ్చి ఉల్లిపాయతో ఎన్నో ప్రయోజనాలు

పచ్చి ఉల్లిపాయలు అనేవి కొందరు తింటుంటారు. పూర్వం కొందరు చద్దన్నంతో ఉల్లిపాయలు తినేవారు. ప్రస్తుతం రోజుల్లో చాలా మంది బిర్యానీతో పచ్చి ఉల్లిపాయలను తింటున్నారు. అయితే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని కొందరు అంటుంటారు. ఎందుకంటే ఉల్లిపాయ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఉల్లిపాయల్లోని పోషకాలు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు అనారోగ్య సమస్యల బారిన పడకుండా చేస్తుందని నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం కొందరు కేవలం బిర్యానీ, మసాలా కూరలకు మాత్రమే ఉల్లిపాయలను వాడుతుంటారు. అయితే డైలీ ఒక పచ్చి ఉల్లిపాయను తినడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మరి పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.

**గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది**

పచ్చి ఉల్లిపాయలను తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులోని క్వెర్సెటిన్ అనే పాలీఫెనాల్ అధిక రక్తపోటు, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

**యాంటీ ఆక్సిడెంట్లు**

ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి అలెర్జీలను తగ్గించడంతో పాటు ఇన్ఫెక్షన్లు రాకుండా చేస్తాయి.

ఎరుపు ఉల్లిపాయల్లో కంటే పసుపు ఉల్లిపాయలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిలో 11 రెట్లు ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించడంతో పాటు ఫ్రీ-రాడికల్‌ను కూడా తగ్గిస్తాయి. వీటివల్ల అనారోగ్య సమస్యలు కూడా దరిచేరవు.

**క్యాన్సర్ సమస్యల నుంచి విముక్తి**

పచ్చి ఉల్లిపాయలను తినడం వల్ల క్యాన్సర్ సమస్యల నుంచి విముక్తి పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఉల్లిలోని సేర్విన్స్ ఆర్గానోసల్ఫర్, ఫ్లేవానాల్స్ వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు కూడా దరిచేరవు.

**తక్కువ కొలెస్ట్రాల్**

ఉల్లిపాయలను పచ్చిగా తినడం వల్ల కొలెస్ట్రాల్ పూర్తిగా తగ్గుతుంది. ఇవి ధమనులలో ఉన్న కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. దీంతో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ అనేది ఉండదు. దీంతో ఊబకాయం వంటి సమస్యల బారిన పడరు. బరువు ఎక్కువగా పెరగకుండా నియంత్రణలో ఉంటుంది. కాబట్టి పచ్చి ఉల్లిపాయలను తినండి. పూర్వం రోజుల్లో పచ్చి ఉల్లిపాయలను ఎక్కువగా తినేవారు. అందుకే ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఫిట్‌గా ఉండేవారు.

**కళ్లు ఆరోగ్యం**

పచ్చి ఉల్లిపాయల వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటారు. ఉల్లిపాయలు క్వెర్సెటిన్, సల్ఫర్ సమ్మేళనాలతో నిండి ఉంటాయి. ఇవి కళ్లను రక్షించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ప్రస్తుతం రోజుల్లో చాలా మంది కంటి సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారు డైలీ వీటిని తినడం వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.





## ‘మంగపతి’తో మెగాస్టార్.. ‘కోర్ట్’ మూవీకి చిరు ఫిదా..

దాదాపు పదేళ్ల నిరీక్షణ తర్వాత 'మంగపతి' పాత్రతో పవర్ ఫుల్ కమ్ బ్యాక్ ఇచ్చారు యాక్టర్ శివాజీ. ఒకప్పుడు హీరోగా, విలన్ గా, ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో అలరించిన శివాజీ .. 2016 తర్వాత సినిమాలకు దూరమయ్యారు. మధ్యలో ఎన్నో, కథలు పాత్రలు ఆయన కోసం వచ్చినప్పటికీ చేయలేదు. దాదాపు పదేళ్ల పాటు ఒక మంచి పాత్ర కోసం ఎదురుచూశారు. అప్పుడొచ్చింది 'కోర్ట్' మూవీలో 'మంగపతి' పాత్ర. ఇందులో 'మంగపతిగా' శివాజీ నటన అభిమానులు ఫిదా చేసింది. నటించాడు అనడం కన్నా జీవించాడు అని చెప్పొచ్చు. అంతలా ఆకట్టుకుంది మంగపతి పాత్ర. నెగటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ లో అదరగొట్టారు. ఇన్నాళ్లుగా వెండితెరపై శివాజీ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నఆయన ఫ్యాన్స్ కి అదిరిపోయే కమ్ బ్యాక్ ఇచ్చారు. సామాన్య ప్రేక్షకుల నుంచి సెలెబ్రెటీల వరకు అంతా శివాజీ నటనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు కూడా అందుకున్నారు. కోర్ట్' సినిమా చూసిన మెగాస్టార్.. 'మంగపతి' పాత్రకు ఫిదా అయ్యారు. శివాజీని స్వయంగా ఇంటికి పిలిచి అభినందనలు తెలియజేశారు మెగాస్టార్. అనంతరం శివాజీ చిరంజీవితో కలిసి సెల్ఫీలు తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను శివాజీ తన ఎక్స్ లో షేర్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ''ఈ క్షణం నా హృదయంలో ఎప్పటికీ నిలిచిపోతుంది. నా ప్రియమైన అన్నయ్య చిరంజీవి 'కోర్ట్' సినిమా చూసి.. మంగపతిని, టీమ్ మొత్తాన్ని అభినందించారు'' అంటూ ట్వీట్ చేశారు. ఇంద్ర, మాస్టర్ సినిమాల్లో శివాజీ.. చిరంజీవితో కలిసి నటించారుచిన్న సినిమాగా విడుదలై అతి పెద్ద విజయాన్ని అందుకుంది 'కోర్ట్' మూవీ. కేవలం రూ. 35 కోట్లతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 50 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. మంచి కంటెంట్, స్క్రీన్ ప్లే, మ్యూజిక్, నటీనటుల పర్ఫామెన్స్ సినీ ప్రియులను ఫిదా చేసింది. తాజాగా ఈమూవీ పై మెగాస్టార్ చిరంజీవి కూడా ప్రశంసలు కురిపించారు.



## ఈసారైనా హిట్టు కొట్టు గురూ..

ఒకప్పుడు టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్న పూరి జగన్నాథ్.. ప్రస్తుతం వరుస డిజాస్టర్లను ఎదుర్కొంటున్నారు. రీసెంట్ గా విడుదలైన లైగర్, డబుల్ ఇస్మార్ట్ బాక్స్ ఆఫీస్ వద్ద ఫ్లాప్స్ గా నిలిచాయి. ఈ క్రమంలో పూరి అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. ఉగాది సందర్భంగా తన కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు. ఇందులో విజయ్ సేతుపతి హీరోగా హీరోగా నటిస్తుండడం ఫ్యాన్స్ లో ఆసక్తిని రేపుతోంది. ఈ కాంబో వినగానే.. ఈ సారి పూరి ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నారని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్ పై ఛార్మి, పూరి జగన్నాథ్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూన్ లో చిత్రీకరణ ప్రారంభం కానున్నట్లు తెలిపారు

## క్షమాపణలు చెప్పిన మోహన్‌లాల్



తాను హీరోగా నటించిన కొత్త సినిమా ‘ఎల్ 2: ఎంపురాన్’ విషయంలో చోటుచేసుకున్న వివాదంపై మోహన్‌లాల్ (Mohanlal) స్పందించారు. సోషల్ మీడియా వేదికగా క్షమాపణలు చెబుతూ పోస్టు పెట్టారు. “రాజకీయం, సామాజిక అంశాలు కొన్ని ‘ఎంపురాన్’లో భాగమయ్యాయి. నాకు ప్రియమైన కొందరిని అవి బాధించాయి. నా సినిమాలు ఏ రాజకీయ ఉద్యమాన్ని, భావజాలాన్ని, మతాన్ని కించపరచకుండా చూడడం ఓ నటుడిగా నా బాధ్యత. అందుకే నా, చిత్ర బృందం తరపున క్షమాపణలు చెబుతున్నా. సంబంధిత సన్నివేశాలను సినిమా నుంచి తొలగించాలని మేం నిర్ణయించుకున్నాం. గత నాలుగు దశాబ్దాలుగా మీలో ఒకడిగా ఉంటున్నా. మీ ప్రేమ, నమ్మకమే నా బలం” అని అభిమానుల్ని ఉద్దేశించి అన్నారు.వివాదం నెలకొన్న నేపథ్యంలో కేరళ సీఎం పినరయి విజయన్ ‘ఎంపురాన్’ సినిమాని కుటుంబంతో కలిసి చూశారు. చిత్ర బృందానికి మద్దతు ఇచ్చారు. భావప్రకటనా స్వేచ్ఛను కాపాడుకోవాలన్నారు.2002లో గుజరాత్‌లో చోటుచేసుకున్న అల్లర్ల నేపథ్యంలో ఇందులో కొన్ని సన్నివేశాలు తెరకెక్కించారు. అల్లర్ల సమయంలో ఓ కుటుంబాన్నిమరో వర్గానికి చెందిన నాయకుడు దారుణంగా హత్య చేయడం.. కొంత కాలానికి అతడే రాజకీయాల్లోకి అడుగుపెట్టడం వంటి అంశాలతో సాగిన ఈ సన్నివేశాలను పలువురు తప్పపట్టారు. ఒక వర్గాన్ని తక్కువ చేసి చూపించేలా ఈ సీన్స్ ఉన్నాయని ఆరోపించారు. ఈ చిత్రాన్ని నిలిపివేయాలని పలువురు డిమాండ్ చేశారు. దీనిపై ఇప్పటికే నిర్మాత గోకులం గోపాలన్ స్పందించగా.. తాజాగా మోహన్‌లాల్ రియాక్ట్ అయ్యారు. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఈ నెల 27న విడుదలైంది.



## శ్రీలీల.. 'గేమ్ ఛేంజర్' గా మారాల్సిందే..

టాలీవుడ్ హీరోయిన్, క్యూట్ బ్యూటీ శ్రీలీల గురించి అందరికీ తెలిసిందే. యంగ్ హీరో రోషన్ పెళ్లి సందD సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి హీరోయిన్ గా పరిచయమైన శ్రీలీల.. అతి తక్కువ సమయంలోనే వేరే లెవెల్ పాపులారిటీ సంపాదించుకుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఏకంగా స్టార్ హీరోయిన్ స్టేటస్ దక్కించుకుంది అమ్మడు. అందం, అభినయంతో ఓ రేంజ్ లో అలరించే శ్రీలీల టాలెంట్ కోసం ఎంత చెప్పినా తక్కువే. డ్యాన్స్ విషయంలో తోప్ అని చెప్పాలి. తన స్టెప్పులు, ఎక్స్ప్రెషన్స్ తో సింపుల్ గా అదరగొట్టేస్తుంది. రీసెంట్ గా బ్లాక్ బస్టర్ హిట్ మూవీ పుష్ప-2లో కిస్సిక్ సాంగ్ తో అందరినీ మెప్పించింది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఓ ఊపు ఊపేసింది బ్యూటీ.అయితే పెళ్లిసందD మూవీ తర్వాత ధమాకాలో నటించిన శ్రీలీల.. మంచి హిట్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చిన అమ్మడు.. నెవ్వర్ బిఫోర్ అనేలా ఆఫర్స్ ను దక్కించుకుంది. కానీ సక్సెస్ రేట్ విషయంలో వెనుకంజలో ఉంది బ్యూటీ. ధమాకా తర్వాత సరైన హిట్ ఆమెకు ఇంకా దక్కలేదు.ధమాకా తర్వాత స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్ ట్రార్డినరీ మ్యాన్, గుంటూరు కారం, రాబిన్ హుడ్ వంటి సినిమాల్లో వరుసగా నటించింది. వాటిలో భగవంత్ కేసరి మంచి హిట్ అని చెప్పవచ్చు. కానీ ఆమె మూవీలో మెయిన్ హీరోయిన్ మాత్రం కాదు. బాలయ్య కుమార్తెగా కనిపించిన శ్రీలీల.. తన యాక్టింగ్ తో మెప్పించిందనే చెప్పాలి.

# ప్రధాన మంత్రి మోదీ మెచ్చిన రేణుక, చిన్నూబాయి



■ మన్ కీ బాత్‌లో ఆదివాసీ మహిళలపై ప్రశంసలు ■ ఆరోగ్యానికి మేలు చేసే ఇప్పపువ్వు వంటకాల ప్రస్తావన
■ ఇప్పప్పువు వంటకాల తయారీలో ఆదివాసీ సంస్కృతి కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్న ప్రధాని
■ గిరిజన మహిళలు సమాజానికి ఎంతో ప్రేరణ కల్పిస్తారని అభినందన..

**ఆదిలాబాద్ ప్రతినిధి, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
ప్రధాని నరేంద్రమోదీ నోట ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన ఆదివాసీ మహిళల మాటలు వినిపించడంతో జిల్లా ప్రజల్లో హరం వ్యక్తమవుతోంది. ప్రతి నెలా జరిగే మన్ కీ బాత్‌లో ఉట్నూరు ఏజె న్సీ ప్రాంతంలో ఇప్పపువ్వు సేకరిస్తూ ఉపాధి పొందుతున్న ఆదివాసీ మహిళలు రేణుక, ఆత్రం చిన్నూబాయి గురించి మోదీ ప్రస్తావించారు. అడవులనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీలకు అడవిలో లభించే ప్రకృతి సంపదే ఉపాధి కల్పిస్తోంది. వేసవిలో మాత్రమే అడవుల్లో లభించే ఇప్పపువును ఆదివాసీ మహిళలు సేకరించి, వాటి దారా తినుబండారాలను తయారు చేస్తూ వాటిని విక్రయించడం ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఈ క్రమంలోనే ఉట్నూరు ఐటీడీఏ దారా భీంబాయి ఆదివాసీ మహిళా సహకార సంఘం సభ్యులు ఆదివాసి ఆహారం పేరిట కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నారు. మహిళలు సేకరించిన ఇప్పపువును లడ్డూలు, గారెలు, కుడుములు, అంబలి వంటివి తయారు చేస్తూ విక్రయిస్తున్నారు. ఈ ఇప్పపువులో ప్రోటీ న్లు, విటమిన్ల లాంటి పోషకాలు సంవృద్ధిగా ఉన్నాయి. ఇప్పప్పువు వంటకాలను విక్రయిస్తూ ఎంతో లాభాన్ని, లాభానికి మించిన పేరుని సంపాదిస్తున్నారని మన్ కీ బాత్‌లో ప్రధాని ప్రశంసించారు. ఇప్పప్పువు వంటకాల తయారీలో ఆదివాసీ సం స్కృతి కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్నారు. ఇలాంటి గిరిజన మహిళలు మన సమాజానికి ఎంతో ప్రేరణ కల్పిస్తారని పేర్కొన్నారు.

**ఇప్ప పువ్వుకు మార్కెట్ అవకాశాలు పెరుగుతాయి**
**ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త**

దేశ ప్రధాని నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా మహువ (ఇప్ప) పువ్వుతో తయారు చేసిన ఆహారపదార్థాలు, స్వీట్ల గురించి ప్రస్తావించారు. దీంతో ఇకపై మహువ (ఇప్ప) పువ్వుకు గణనీయమైన డిమాండ్ పెరుగుతుందని, మార్కెట్ బాగా ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. ఆదివారం ఆయన నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మన్ కీ బాత్ ప్రత్యక్ష ప్రసారాన్ని బీజేపీ నేతలతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్ల యొక్క అద్భుత ప్రయత్నాన్ని ప్రస్తావించిన విషయాన్ని ధన్ పాల్ ప్రత్యేకంగా గుర్తు చేశారు. ఇద్దరు అక్కాచెల్లెళ్లు మహువ (ఇప్ప) పువ్వును ఉపయోగించి రుచికరమైన ఆహార పదార్థాలు, స్వీట్లు తయారుచేయడాన్ని ప్రధాని ప్రత్యేకంగా మన్ కీ బాత్ లో ప్రస్తావించడాన్ని గొప్ప విషయంగా అభివర్ణించారు. ఆదివాసీ సంప్రదాయానికి ఆధునికతను జోడించి, ఈ సంప్రదాయ పుష్పానికి కొత్త ఉపయోగాలను కనుగొనడం అద్భుతమని ఎమ్మెల్యే ధన్ పాల్ అన్నారు. ఇద్దరు అక్కాచెల్లెళ్ల ప్రయత్నం కారణంగా మహువ (ఇప్ప) పువ్వుకు రానున్న రోజుల్లో కొత్తగా మార్కెట్ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఇది ఆదివాసీ సముదాయాలకు ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా గొప్ప మార్గాన్ని చూపిస్తుందన్నారు. బీజేపీ నాయకులు, మండల అధ్యక్షులు, తాజా మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కుభీర్‌లో అలరించిన కుస్తీ పోటీలు

**కుభీర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన కుస్తీ పోటీలు ప్రేక్షకులను అలరించాయి. మండ లంలో నిర్వహించే కుస్తీ పోటీలకు బాలికలు పాల్గొనే సంఖ్య పెరుగుతూ వస్తుంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఉగాది రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. మొదటి బహుమతిగా విజేతకు రూ.5 వేల నగదు అందిస్తారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పెంటాజీ, ఆలయ కమిటీ నిర్వాహకులు, కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ పి.రవీందర్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## కవులు, రచయితల పాత్ర కీలకమైంది



**ఉట్నూర్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
కవులు, రచయితలు అనేక పుస్తకాలను రాసి సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలపై ప్రజల్లో చైతన్యాన్ని నింపడంలో విశేష కృషి చేస్తున్నారని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉట్నూర్ సాహితీ వేదిక - దేవకీయా సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యాన్ని రగిలించి, అనేక విషయాలపై అవగాహన కల్పించడంలో కవులు, రచయితల పాత్ర కీలకమైందని అన్నారు. బాధ్యత గల పౌరులుగా కవులు, రచయితలు తమ పుస్తకాల ద్వారా సమాజాన్ని మేలుకొల్పి, సమాజ హితం కోసం పాటు పడటం అభినందనీయమన్నారు. మనిషి జీవితంలో చివరికి మిగిలేది జ్ఞాన మొక్కటేనని అన్నారు. అనంతరం కవులను, రచయితలను శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేశారు. అంతకుముందు లక్కారంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉట్నూర్ సాహితీ వేదిక సభ్యులు, దేవకీయా సాహితీ సేవా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రూప్-1లో ఫలితాల్లో ప్రతిభ






**ఆదిలాబాద్, మార్చి 30 (ప్రభాత సమాచారం)**
టీజీపీఎస్సీ నేడు విడుదల చేసిన గ్రూప్-1 పరీక్ష జనరల్ ర్యాంకింగ్ లో నిర్మల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ భార్య బరీరా ఫరీద్, రాష్ట్రస్థాయిలో 68వ ర్యాంకును (బిసి ఈ కేటగిరీలో మొదటి ర్యాంకు) సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కాగా బరీరా ఫరీద్ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ నుంచి డాక్టర్ ఆఫ్ ఫార్మసీ డిగ్రీని పూర్తి చేశారు. సివిల్ సర్వీసెస్ కు సన్నద్ధమవుతున్నా ఫరీద్ 2022లో సివిల్స్‌లో ఇంటర్వ్యూ వరకు వెళ్ళింది. హైదరాబాద్ కు చెందిన షేక్ ఫరీరుద్దీన్, షమీన్ ఉన్నిసాల కూతురు బరీరా ఫరీద్. బరీరా ఫరీద్ తండ్రి భారత వాయుసేనలో రిటైర్డ్ ఉద్యోగి. ఏడుగురు సంతానంలో బరీర ఫరీద్ అందరిలో చిన్నది. గ్రూప్-1 ర్యాంకింగ్స్ ఫలితాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు బరీర ఫరీద్‌కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. గ్రూప్-1 ర్యాంకింగ్స్ ఫలితాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు బరీరా ఫరీద్‌ను కలెక్టర్ అభిలాష సహా జిల్లా అధికారులు అభినందించారు.

**భైంసాలో ..** ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు-1 పరీక్షా ఫలితాల్లో భైంసా మండలం వానల్‌పాడ్ గ్రామానికి చెందిన సంపత్ రెడ్డి గ్రూప్-1లో 59వ ర్యాంక్ సాధించగా, భైంసాలో నివాసమంటున్న సుర్వే సాయి కుమార్ 157వ ర్యాంకును సాధించాడు. అయితే సాయికుమార్ స్వస్థలం లోకేశ్వరం మండలం పోట్పల్లి గ్రామం. ర్యాంకులు సాధించిన వీరిని గ్రామ యువతకు ఆదర్శంగా నిలవడం సంతోషాన్ని ఇస్తుందన్నారు.

**కరండే మహేందర్ రెడ్డికి సన్మానం..**
బాసర మండల కేంద్రంలోని కిర్గుల్ (బి) గ్రామానికి చెందిన కరండే మహేందర్ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసిన గ్రూప్-1లో డిఎస్పీగా నియమకమయ్యారు. ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో భైంసా మండలంలోని ర్యాంకు ఇప్పటికే గుడి హత్నూర్ ఎస్పైగా విధులు నిర్వహిస్తున్న మహేందర్ గతంలో సైతం ఎస్జీటి స్కూల్ టీచర్‌గా సెలెక్ట్ అయిన ఎస్సైగా విధులు నిర్వహించేందుకు మక్కువ చూపారు. అనంతరం గ్రూప్-1 ఎగ్జామ్‌లో పాల్గొని డీఎస్పీగా నియామకమయ్యాడు.కె. మహేందర్‌ను బాసర మండల నాయకులు శాలువతో సత్కరించి స్వీట్ తినిపించారు. కార్యక్రమంలో బాసర మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు జంగం రమేష్, పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.గంగాధర్ తదితరులున్నారు.

**సుమంత్ గౌడ్‌కు 286వ ర్యాంకు..**
మంచిర్యాల జిల్లా వాసి మండల సుమంత్ గౌడ్ గ్రూప్-1 ఫలితాల్లో రాణించారు. ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో 286వ ర్యాంకు సాధించి జిల్లాకే గర్వకారణంగా నిలిచారు. నేన్నెల మండలం అవడం గ్రామానికి చెందిన మండల సుమంత్ గౌడ్ రాష్ట్ర స్థాయి ఫలితాల్లో మల్టీ జోన్‌లో 12 ర్యాంకు సాధించడం విశేషం. మండల మురళీ గౌడ్ దంపతుల కుమారుడైన సుమంత్ ఇప్పటకీ గ్రూప్ -2, 3, 4 ఉద్యోగాలు సాధించిన ఆయన ప్రస్తుతం హైదరాబాద్ లోని జీహెచ్‌ఎంసీలో గ్రూప్ -4 ఉద్యోగం చేస్తున్నారు.